జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

# జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥ సంపుటి:1 ॥ సంచిక: 94 ॥ శనివారం ॥ 29-8-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

29 ఆగస్టు 2026 - శనివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:05 సూర్యాస్తమయం - సా. 6:28 తిథి పాడ్యమి ఉ. 9:55 వరకు తరువాత విదియ సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం పూర్వాభాద్ర తె. 3:31o వరకు తరువాత ఉత్తరాభాద్ర యోగం సుకర్మ ఉ. 6:33 వరకు కరణం కౌలవ ఉ. 9:55 వరకు తైతుల రా. 9:47 వరకు వర్జ్యం ఉ. 9:45 నుండి ఉ. 11:23 వరకు దుర్ముహూర్తం ఉ. 7:44 నుండి ఉ. 8:34 వరకు రాహుకాలం ఉ. 9:11 నుండి ఉ. 10:44 వరకు యమగండం మ. 1:49 నుండి మ. 3:22 వరకు గుళికాకాలం ఉ. 6:05 నుండి ఉ. 7:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:29 నుండి తె. 5:17 వరకు అమృత ఘడియలు రా. 7:32 నుండి రా. 9:10 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:52 నుండి మ. 12:41 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున



# నాగబాబుకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

### ఏపీ గ్రీన్ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

అమరావతి, ఆగస్టు 28 :

**ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రీచ్‌మెంట్ (ఏపీ గ్రీన్) కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ ఎమ్మెల్సీ శ్రీ కొణిదెల నాగబాబు శుక్రవారం సతీసమేతంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం రాష్ట్ర పరిపాలనలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. నాగబాబు కొత్త బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందించారు.**

ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెంపు, హరితాభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రకృతి సంపదను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఏపీ గ్రీన్ కీలక వేదికగా నిలుస్తోందని సీఎం పేర్కొన్నట్లు సమాచారం. ఈ దిశగా నాగబాబు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఏపీ గ్రీన్ (మిగతా 2వ పేజీలో)



## రాఖీ పౌర్ణమి వేడుకల్లో చంద్రబాబు

బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల ఆత్మీయ సందర్శన

# మెట్రో ప్రాజెక్టులపై సీఎస్ సమీక్ష

**ప్రజా రవాణా బలోపేతంపై ప్రత్యేక దృష్టి**

**పనుల పురోగతిని పరిశీలించిన అధికారులు**

**భవిష్యత్ రవాణా అవసరాలపై చర్చ**

**ప్రాజెక్టుల సకాలంలో పూర్తి లక్ష్యంగా ఆదేశాలు**



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మెట్రో విస్తరణ పనులు, ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

- హైదరాబాద్, ఆగస్టు 28



# రాఖీ పౌర్ణమి వేడుకల్లో రేవంత్

**జూబ్లీహిల్స్ నివాసంలో రక్షాబంధన్ సందడి.. మహిళా ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు**

**బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల ప్రత్యేక సందర్శన.. అంధ బాలికల ఆశీస్సులు అందుకున్న ముఖ్యమంత్రి**

**రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు మహిళా మంత్రులు, మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు.**

రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మితో పాటు కమిషన్ సభ్యులు కూడా పాల్గొని ముఖ్యమంత్రికి రక్షాబంధన్ శుభాకాంక్షలు అందించారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు సమాచారం. వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల మహిళా చైర్‌పర్సన్లు కూడా ముఖ్యమంత్రిని కలిసి రాఖీలు కట్టారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యంపై వారు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణకు చేపడుతున్న చర్యలను అభినందిస్తూ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు కూడా ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుని రాఖీలు కట్టి ఆశీర్వచనాలు (మిగతా 2వ పేజీలో)



# ఒంగోలులో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

## 20 మంది ప్రముఖులకు మంత్రి నారా లోకేష్ నివాళి

**సమాజానికి విశిష్ట సేవలందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆవిష్కరించారు. కిమ్స్ హాస్పిటల్ ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**

ఒంగోలు, ఆగస్టు 28 : ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, నాయకులు హాజరయ్యారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన వారి ఆలోచనలు, త్యాగాలు, సేవలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా కొత్త తరాలు వారి జీవిత గాథలను తెలుసుకుని ఆదర్శంగా తీసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ప్రసిద్ధ ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఒంగోలు జాతి పశువుల విశిష్టతను చాటిచెప్పేలా ఈ విగ్రహం నిలుస్తుందని పేర్కొన్నారు. ఒంగోలు సంస్కృతి, (మిగతా 2వ పేజీలో)

# ఆయిల్‌పామ్ సాగు వేగవంతం చేయాలి

**మంత్రి తుమ్మల తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్, ఆగస్టు 28: రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పురోగతి, ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, రసాయన ఎరువుల లభ్యత, యూరియా సరఫరా, ఇబ్బందులు, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు తదితర అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతులకు వ్యవసాయ పనులు సులభతరం చేయడంతోపాటు సాగు ఖర్చులు తగ్గించేందుకు అమలు చేస్తున్న (మిగతా 2వ పేజీలో)





# సాగునీటి కోసం రైతుల హైవే దిగ్బంధం

## హంద్రీనీవా, హెచ్‌ఎల్సీ కాలువల ద్వారా నీటి విడుదలకు డిమాండ్

**ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆందోళన**

**రైతులతో కలిసి హైవేపై బైఠాయించిన విశ్వేశ్వరరెడ్డి**

**పురుగుల మందు డబ్బాలతో నిరసన తెలిపిన అన్నదాతలు**

అనంతపురం, ఆగస్టు 28 :

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో సాగునీటి సమస్యపై శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి తరువాయి 2 వ పేజీలో...

## చెరువులు కనుమరుగవడంతోనే

# నగరాల్లో వరదలు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్, ఆగస్టు 28 :

నగరాల్లో వరదలు ముంచెత్తడానికి చెరువులు కనుమరుగవడమే ప్రధాన కారణమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైదరాబాద్‌లో 3, 4 సెంటీమీటర్ల వర్షం వచ్చినా రహదారులపైకి నీరు చేరుతోందని చెప్పారు. ఇక్కడ చెరువులు ఆక్రమణలకు గురవడంతోపాటు ఇన్ లెట్లు సరిగ్గా లేవన్నారు. ఉస్మానియా (మిగతా 2వ పేజీలో)

# నేటి రాశి ఫలాలు

**మేషం:** వ్యాపార వ్యవహారాలలో కొంత జాగ్రత్త అవసరం. చేపట్టిన పనులు మందగిస్తాయి. ఆర్థిక విషయాలు నిరాశాజనకంగా సాగుతాయి. మాతృ సంబంధిత అనారోగ్యములు కొంత బాధిస్తాయి. సన్నిహితులతో చిన్నపాటి వివాదాలు తప్పవు. ఉద్యోగమున శ్రమాధిక్యత పెరుగుతుంది.

**వృషభం:** స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. సమాజంలో ప్రముఖులతో నూతన పరిచయాలు పెరుగుతాయి. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వ్యాపార ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు. మిత్రులతో సభ, సమావేశాలలో పాల్గొంటారు. రావలసిన సొమ్ము సకాలంలో అందుతుంది.

**మిథునం:** వ్యాపారాలలో స్వల్ప లాభాలు అందుతాయి. నిరుద్యోగులకు నిరాశ తప్పదు. సన్నిహితులతో మాటపట్టింపులు తప్పవు. చేపట్టిన పనుల్లో స్వల్ప అవాంతరాలు కలుగుతాయి. నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. ధనపరంగా ఇబ్బందులు ఎదురవుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**కర్కాటకం:** నూతన వాహన యోగం ఉన్నది. ఉద్యోగాలలో ఆశించిన మార్పులుంటాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. ఆప్తుల నుంచి కీలక సమాచారం అందుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం:** నిరుద్యోగులకు మానసిక ఒత్తిడి తప్పదు. చేపట్టిన వ్యవహారాలలో స్వల్ప అవాంతరాలు కలుగుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు మరింత బాధిస్తాయి. ఋణ దాతల ఒత్తిడి పెరుగుతుంది. దూర ప్రయాణ సూచనలున్నవి. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి.

**కన్య:** ఆకస్మిక ధనలాభ సూచనలున్నవి. వ్యాపార, ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ఆప్తుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. చేపట్టిన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**తుల:** వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగాలు దక్కుతాయి. విందు వినోద కార్యక్రమాలకు ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలలో కొత్త వ్యక్తుల పరిచయాలు కలుగుతాయి. కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. సన్నిహితులతో మాటపట్టింపులు ఉంటాయి. ఉద్యోగాలలో సమస్యలు అధిగమించి ముందుకు సాగుతారు. నూతన వాహనయోగం ఉన్నది. వృత్తి వ్యాపారాలలో ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనస్సు:** దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. చిన్ననాటి మిత్రులతో ఊహించని వివాదాలు కలుగుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ముఖ్య వ్యవహారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడులు తప్పవు.

**మకరం:** వ్యాపార ఉద్యోగాలలో అనుకున్న మార్పులు చోటుచేసుకుంటాయి. ఆత్మీయుల నుంచి ఊహించని ఆహ్వానాలు అందుతాయి. సోదరులతో వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. గృహమున శుభకార్యములు నిర్వహిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** వ్యాపార, ఉద్యోగాలలో ఆశించిన పురోగతి సాధిస్తారు. చేపట్టిన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. పాత ఋణాలు తీర్చగలుగుతారు. బంధు మిత్రుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** బంధువులతో శుభకార్య విషయమై చర్చలు చేస్తారు. సన్నిహితులతో వివాదాలు కలుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో అంతంత మాత్రంగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు వాయిదా వెయ్యడం మంచిది. చేపట్టిన పనులలో శ్రమకు తగిన ఫలితం కనిపించదు.



# రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలని ఆకాంక్షిస్తూ రక్షాబంధన్ పండుగ సందేశాన్ని వివరించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలియజేసి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మలక్‌పేట్ ప్రభుత్వ అంధ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ముఖ్యమంత్రి నివాసానికి వచ్చి రాఖీలు కట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినులు ముఖ్యమంత్రికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేయగా, సీఎం వారితో ఆత్మీయంగా మాట్లాడారు. వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ వారికి ప్రోత్సాహం అందించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం సోదరభావం, పరస్పర గౌరవం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచింది. సమాజంలో మహిళల గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# మెట్రో ప్రాజెక్టులపై సీఎస్ సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 28 :** నగర అభివృద్ధికి అనుగుణంగా మెట్రో రైలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టుల పురోగతిని అధికారులు ప్రధాన కార్యదర్శికి వివరించా రు. వివిధ మార్గాల్లో కొనసాగుతు న్న నిర్మాణ పనులు, భూసేకరణ, సాంకేతిక అంశాలు, ఆర్థిక పురోగతికి సంబంధించిన వివరాలను సమర్పించారు. పనులు నిర్ణీత గడువుల్లో పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సంజయ్ జాజు అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో మెట్రో రైలు కీలక పాత్ర పోషిస్తోందని సమావేశంలో అభిప్రాయ పడినట్లు సమాచారం. ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన, పర్యావరణహిత రవాణా సదుపాయాలను అందించడంలో మెట్రో వ్యవస్థ మరింత విస్తరించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. భవిష్యత్ నగరాభివృద్ధి ప్రణాళికల్లో మెట్రో విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను కూడా సమావేశంలో సమీక్షించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, అనుమతుల జారీ, నిర్మాణ పనుల వేగం వంటి అంశాలపై చర్చ జరిగింది. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యానికి మెట్రో రైలు వ్యవస్థ ప్రధాన బలంగా నిలుస్తుందని సంజయ్ జాజు పేర్కొన్నారు. భవిష్యత్ జనాభా పెరుగుదల, నగర విస్తరణను దృష్టిలో ఉంచుకుని ప్రజా రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మెట్రో ప్రాజెక్టుల సకాల అమలు ద్వారా నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ భవిష్యత్ మొబిలిటీ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా చర్చించారు. మెట్రో, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల మధ్య సమన్వయాన్ని పెంచి ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మెట్రో ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.




# ఆయిల్‌పామ్ సాగు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించాల్సిన పనిముట్లను ఖరారు చేసినట్లు తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనిముట్లను ఎంపిక చేసి పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈసారి యాంత్రీకరణ పథకం కింద అందించే రాయితీ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేవని.. కేంద్రం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు యూరియా సరఫరా చేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆగస్టు సరఫరా ప్రణాళికలో భాగంగా 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి తెప్పించగలిగామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, యాప్‌లో బుకింగ్, లభ్యత, కొనుగోలు ప్రక్రియ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను తుమ్మల ఆదేశించారు.

# సాగునీటి కోసం రైతుల హైవే దిగ్బంధం

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో రైతులు రోడ్డెక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయ ని, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంత పురం-బళ్లారి జాతీయ రహదారిపై రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి బైఠాయించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనడంతో హైవేపై వాహనాల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయాయి. ప్రభుత్వానికి తమ గోడు వినిపించడానికి తప్ప మరో మార్గం లేదని రైతులు పేర్కొన్నారు. నీటి విడుదల విషయంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. ఉరవకొండ సమీపంలోని హంద్రీనీ వా బ్రిడ్జిపై జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రైతులు తమ ఆవేదనను వినూత్న రీతిలో వ్యక్తం చేశారు. పురు గుల మందు డబ్బాలను చేతబట్టి నిరసన తెలుపుతూ పంటలు ఎండిపోతే ఆత్మహత్యలే మార్గమవుతాయనే ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీరు అందక ఇప్పటికే అనేక ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పరిస్థితి మరింత విషమిస్తుందని హెచ్చరించారు. హంద్రీనీవా, హెచ్ఎల్సీ కాలువల ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న వేలాది కుటుంబాల భవిష్యత్తు ప్రస్తుతం నీటి లభ్యతపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రైతులు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. సాగునీరు లేక పంటల పరిస్థితి దయనీయంగా మారిందని, అప్పుల భారంతో రైతులు కృంగిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని నీటి విడుదలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని విమర్శించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమం కారణంగా హైవే పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఒంగోలులో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ విగ్రహం నగరానికి మరో ఆకర్షణగా మారుతుందని అభిప్రాయపడ్డారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా చరిత్రను సజీవంగా ఉంచే ప్రయత్నం జరుగుతోందని పలువురు నాయకులు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావం, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువతలో చైతన్యం కలిగించేలా ఈ విగ్రహాలు సందేశాత్మకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఒంగోలు నగర అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మహనీయుల సేవలను గుర్తుచేస్తూ, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ఒంగోలు నగర చరిత్రలో మరో ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

# ప్రచురణ వివాదంలో సోనియా ఆత్మకథ

## స్పందించిన పెంగ్విన్ ఇండియా

**ఇంటర్నెట్‌డెస్క్:** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తన జీవిత ప్రయాణంపై 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట ఆత్మకథను తీసుకువస్తోన్న సంగతి తెలిసిందే. దీని ప్రచురణకు సంబంధించి నెట్టింట ఓ వార్త చక్కర్లు కొట్టింది. కంటెంట్ మార్పు విషయంలో వచ్చిన విభేదాల కారణంగా పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ఈ పుస్తక ప్రచురణ నుంచి వైదొలిగినట్లు ప్రచారం జరిగింది. దీంతో ఈ ఊహాగానాలపై పెంగ్విన్ ఇండియా తాజాగా స్పందించింది. ఆ వార్తలు అవాస్తవమని తెలిపింది. "'బిలాంగింగ్' పుస్తకానికి భారత్‌లో పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రచురణకర్త కాదు. ఈ పుస్తకంలో ప్రతిపాదించిన మార్పులను చేసేందుకు రచయిత తిరస్కరించినందుకే మేం బుక్ పబ్లిష్ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవి వాస్తవ పరిణామాలకు భిన్నంగా ఉన్నాయి. ఒక, ప్రచురణకర్తగా వాస్తవాలను సరిచూసుకోవడం మా బాధ్యత. అందుకు అవసరమైతే రచయితలకు కొన్ని సిఫార్సులు కూడా చేస్తుంటాం. ఇది పబ్లిషింగ్ ప్రక్రియలో సాధారణ ప్రక్రియే. ఈ పుస్తకం విషయంలోనూ మేం కొన్ని చర్చలు జరిపాం. ఆ సమయంలో ప్రచురణకు ఆసక్తిగా ఉన్నప్పటికీ.. కొన్ని కారణాల వల్ల ఆ బాధ్యతలను తీసుకోలేదు.

# నాగబాబుకు సీఎం శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం, అటవీ సంపద విస్తరణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ మరియు వృక్ష సంపదను 50 శాతానికి పెంచాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనలో ఏపీ గ్రీన్ కీలక పాత్ర పోషించనుంది. నాగబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత ముఖ్యమంత్రిని కలవడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. జనసేన పార్టీకి చెందిన ప్రజాప్రతిని ధిగా మాత్రమే కాకుండా, పర్యావరణ రంగంలో కీలక బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా ఆయనపై రాష్ట్ర ప్రభుత్వం విశ్వా ఓసం ఉంచిందని పరిశీలకులు అభిప్రాయపడుతు న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

# ...నగరాల్లో వరదలు

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీలో నిర్వహించిన 'అర్బన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. " దేశంలోని అనేక నగరాల్లో చెరువులు కబ్జాలకు గురవుతూ కనుమరుగవుతు న్నాయి. దిల్లీలోని అనేక చెరువులు పార్కింగ్ యార్డులుగా మారాయి. హైడ్రా ద్వారా వస్తున్న మార్పులను గ్రహించి పశ్చిమ బెంగాల్ ఐఏఎస్ అధికారులు సంప్రదించారు. కోల్‌కతా నగరంలోనూ ఈ తరహా ఏజెన్సీ అవసరం ఉందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో హైడ్రాను అడ్డుకునేందుకు ల్యాండ్ మాఫియాకు చెందిన వారు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా వాటన్నింటినీ దాటుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై అబద్ధాలు ప్రసారం చేస్తున్నారు.

# శ్వేత సంపాదకీయం

**శనివారం 29-8-2026**

## కాంగ్రెస్‌లో కలుపు మొక్కలు!

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటు కొత్తేమీ కాదు.. ఇవే మొదలు కాదు..ఇవే చివరికి కూడా కావు. అధికారం ఉంటే ఒక రకమైన కొట్లాట ఉంటుంది. లేకుంటే మరో రకమైన కొట్లాట ఉంటుంది. ఇవన్నీ కూడా ఆధిపత్యపోరులో భాగమే. ఒకరంటే ఒకరికి పడదు. ఒకరంటే ఒకరికి గిట్టదు. ప్రజల పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి దంబాచారాలు ప్రచారం చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఏ ఒక్కరు కూడా సమయం వెచ్చించి ప్రజా సమస్యలపై మాట్లాడరు. తాజా పరిణామాలను పరిశీలిస్తే...రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోవడం లేదన్నది ముమ్మాటికి నిజం. రేవంత్ టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అన్నదే వారు చూసారు తప్ప కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని వచ్చారన్న నిజాన్ని పట్టించుకోరు. అందుకే అడపాదడపా వారు నోరు పారేసుకుంటారు. మేమున్నామని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంటారు. మంత్రిగా కొండా సురేఖ పెద్దగా పొడించిందేమీ లేదు. దేవాదాయశాఖలో ఎన్ని గుళ్లల ఉన్నాయో, ఎంతమంది పూజారులు ఉన్నారో, ఎలాంటి పూజాదిక వ్యవస్థ మనదగ్గర ఉందో ఆమెకు తెలియదు. బ్రోచర్లు విడుదల చేయడం, బోనాలెత్తడం తప్ప ఈ మూడేళ్లలో ఆమె చేసింది శూన్యం. దేవాలయాలు కునారిల్లుతున్నాయి. ధూపదీప నైవేద్యాలు అందడం లేదు. అన్యాక్రాంతం అయిన భూముల్లో ఇంచు భూమి కూడా ఆమె వెనక్కి తీసుకోలేదు. గ్రామాల్లో దేవాలయాల భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి, కొందరు ఏకంగా పట్టాలు చేసుకున్నారు. ఉమ్మడి వరగంల్ జిల్లాలోనే ఇలా వందలాది ఎకరాలు ఉంటాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట చెన్నకేశవస్వామి దేవాలయ భూములు కౌలు చేస్తున్నవారే పట్టాలు చేయించుకున్నారు. జీడికల్ భూములు, కొండాపూరం భూములు, ఇలా చెప్పుకుంటూ పోతే ఊరికో చరిత్ర ఉంది. ఆమె ఏనాడూ ఈ భూముల గురించి మాట్లాడడం లేదు. అటవీ శాఖ మంత్రిగా అసలు ఒక్క మొక్కయినా నాటి పెంచారా అన్న అనుమానం కలుగుతుంది. ఎపిలో పవన్ కళ్యాణ్ సామాజిక వనాల పెంపునకు పాల్పడుతుంటే ఇక్కడ కనీసం వరమహోత్సవాలు లేవు. ఉన్నా మొక్కుబడిగా సాగుతున్నాయి. ఇవన్నీ వదిలేసి కూతురుతో సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయించి, తనకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడడం వారికే చెల్లింది. నిజానికి ఆమె దేవాలయాలను పట్టించుకుని, అడవులను పట్టించుకుని ఉంటే జనం ఆమె అంటే అభిమానం చూపేవారు. కానీ కూతరు రాజకీయం ముఖ్యం. రాజకీయాలు తప్ప ప్రజల సేవ ముఖ్యం కాదు. ఇక చిన్నరెడ్డి కూడా అంతే.

ప్రణాళికి సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ప్రజావాణిలో వచ్చిన అనేక ముఖ్యమైన సమస్యలు ఏమిటో వాటిని ఎలా పిరష్కరించారో చెప్పలేరు. రాజగోపాల రెడ్డికి మంత్రి పదవి కావాలి. ఆయన జీవిత ధ్యేయం అదే. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌లో డ్రామాలు నడుస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ దశదిశా లేకుండా వ్యవహరించింది. కెసిఆర్‌ను నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు. అందుకే అధికారం లోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు పట్టింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీని చూసి ఓటేయలేదు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల అవినీతి కార్యక్రమాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ విషయం కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదు. నిజానికి కాంగ్రెస్‌లో బలమైన నేతగా ఎదిగిన అవకాశం ఉమ్మడి ఎపిలో ఒక్క రాజశేఖర్ రెడ్డికే సొంతం. ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేక పోయారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమని ఊరుకోక తప్పదు. ఎందుకంటే కొండాసురేఖ,చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం కాంగ్రెస్ నేతలు చేయరు.

నిజంగానే వీరిద్దరిని పీకి అవతల పడేస్తే కాంగ్రెస్‌లో చురుకు పుడుతుంది. కాంగ్రెస్ బలం పెరుగుతుంది. జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడితే ఏమయ్యింది. వీరు పోయినా ఏమీ కాదు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడింది. బిఆర్‌ఎస్‌ను మించి పాలన సాగిస్తారని అనుకుంటే మంత్రులంతా పర్సంటేజీల ఖాతాలు తెరిచారు. గ్రామస్థాయిలో అవినీతి మరింత పెరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం భరిస్తూ పోతే వీరి జాబితా పెరగడమే తప్ప తగ్గదని గురించాలి. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమనకుండా పనిచేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాత్రం తలలు ఎగరేస్తున్నారు. ఈ ఇద్దరు నేతు ఏ పార్టీలోకైనా వెళ్లి రాగలరని ఇప్పటికే రుజువయ్యింది. బిఆర్‌ఎస్ పాలనను నిలదీస్తూ...ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించడం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారే తప్ప కాంగ్రెస్‌పైనో లేదా రాహుల్‌పైనో ప్రేమతో కాదు. కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం ఎవరన్న ప్రశ్న ఉదయించినప్పుడు, తాను ఉన్నానన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించడంతోనే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. అధికారం దక్కాక ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో మంత్రులదీ పెద్ద పాత్రే ఉంది. అయితే పాత కాంగ్రెస్ సంస్కృతిని మరవకపోవడంతో పార్టీలో క్రమశిక్షణ కట్టుతప్పింది. వీరివల్ల ఎన్నుకున్న ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేదన్న ప్రచారం బాగా వ్యాప్తి చెందుతున్న వేళ కొండా సురేఖ లాంటి వారి చర్యలు కాంగ్రెస్‌కు బలహీనతే తప్ప బలం కాదు. వీరిని వదిలించుకుంటే తప్ప మేలు జరగదు. కాంగ్రెస్ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు



హైదరాబాద్, ఆగస్టు 28, :
రక్షాబంధన్ పండుగ సందర్భంగా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు పార్టీ మహిళా నేతలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మహిళా నాయకులు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమలు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. పండుగ సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో మహిళా నేతలను కేసీఆర్ సాదరంగా ఆహ్వానించి పలకరించారు. రాఖీ కట్టిన అనంతరం వారితో కొద్దిసేపు ముచ్చటించి వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగిన వేడుక అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పరస్పర ప్రేమ, ఆప్యాయత, విశ్వాసానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. కుటుంబ బంధాలతో పాటు సామాజిక సంబంధాలను కూడా మరింత బలోపేతం చేసే ప్రత్యేకత రక్షాబం ధన్‌కు ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుల ఉమలు కేసీఆర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలపై కూడా ఆయనతో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా నేతల అభినం దనలకు స్పందించిన కేసీఆర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. రాఖీ వేడుకలు సాదాసీదాగా జరిగినప్పటికీ ఆత్మీయత నిండిన వాతావరణంలో కొనసా గాయి. కేసీఆర్ మహిళా నేతలను ఆశీర్వదించి వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయగా, నాయకులు కూడా మాజీ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్ర మాన్ని ముగించారు.

## రాఖీ వేడుకల్లో పాల్గొన్న ఈటల రాజేందర్



హైదరాబాద్, ఆగస్టు 28, :
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తన శామీర్‌పేట్ నివాసంలో ఆడబిడ్డలతో కలిసి రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, బాలికలు ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆప్యాయత, అనుబంధా లకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను అందరితో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాఖీ పండుగ అన్నాచె ల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, పరస్పర విశ్వాసానికి ప్రతీక అని ఆయన అన్నారు. కుటుంబ బంధాలను మరింత బలపరిచే ఈ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సోదరభావాన్ని పెంపొం దించే విలువ లను రక్షాబంధన్ గుర్తు చేస్తుందని వివరించా రు. తన నివాసానికి వచ్చిన ఆడబిడ్డలు ఆప్యాయంగా రాఖీలు కట్టడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఎంపీ తెలిపారు. సొంత అక్కాచెల్లెళ్లతో పాటు అనేక మంది మహిళలు, బాలికలు రాఖీలు కట్టడం ద్వారా తమపై చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంద`ర్భంగా వారితో ముచ్చటించి శుభాకాంక్షలు అందజేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వ ర్యం వెల్లివిరియాలని ఈటల రాజేందర్ ఆకాంక్షించారు.

సమాజంలో మహిళలకు గౌర వం, భద్రత, సమాన అవకా శాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నా రు. మహిళల అభ్యున్నతి దేశ అభివృద్ధికి కీలకమని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా తోబు ట్టువుల మధ్య బంధం మరింత బలపడాలని, కుటుం బాలు ఆనందంతో కళకళలా డాలని ఆయన కోరుకున్నారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో సంతో షాలు నింపా లని, పరస్పర సహకారం, ప్రేమాభిమానాలు మరింత పెరగాలని అభిలషించారు. భారతీయ సంప్రదా యాల ను భావితరాలకు చేరవేయడంలో ఇలాంటి పండుగలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల ప్రేమ, ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ సమాజాభివృద్ధికి కృషి కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్

**విశాఖ కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్**

అమరావతి,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ఎఐ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్-లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మచిలీపట్నం-హైదరాబాద్-ముంబై, చెన్నై-హైదరాబాద్-ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ÷బైర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా-ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్-హంగ్రీ ఎఐ మోడల్స్ కంటే ఎఐ ఇన్ఫరెన్సింగ్, క్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీలో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉపయోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.

## బిసి, ఇబిసి విద్యార్థులకు చేయూత

హైదరాబాద్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తులను తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థులకు అవకాశం లభిస్తుంది.

## రక్షణ రంగంలో మరో ముందడుగు

### అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): భారత్ - అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ పర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.



## ఈశాన్య సరిహద్దులో 76 కిలోల మాదకద్రవ్యాలు స్వాధీనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28, :**

ఈశాన్య భారత సరిహద్దు ప్రాంతంలో భారీ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భగ్నం చేశారు. రెండు వేర్వేరు ఆపరేషన్లలో మొత్తం 76 కిలోల మెథాంఫెటమైన్ మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వీటి విలువ కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర సంస్థలు కొనసాగిస్తున్న నిఘాలో భాగంగా ఈ భారీ పట్టివేత చోటుచేసుకుంది. డీఆర్ఐ అధికారులు అందిన నిఘా సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వాహనాలను తనిఖీ చేయగా మాదకద్రవ్యాల రవాణా వెలుగులోకి వచ్చింది. రెండు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారీ మొత్తంలో మెథాంఫెటమైన్ మాత్రలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాదారులు మాదకద్రవ్యాలను అత్యంత చాకచక్యంగా వాహనాల్లో ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య అరల్లో దాచిపెట్టినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ తనిఖీల్లో గుర్తించలేని విధంగా వాహనాలను మార్పులు చేసి వాటి లోపల ప్రత్యేక గదులను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. సాంకేతిక పద్ధతులు, నిఘా సమాచారంతో ఈ అక్రమ రవాణా యత్నాన్ని అధికారులు బయటపెట్టగలిగారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. నిందితుల నుంచి కీలక సమాచారం సేకరిస్తున్నామని, ఈ మాదకద్రవ్యాల సరఫరా వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలతో వీరికి సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ సాగుతోంది. ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంలో ఉండటంతో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు కేంద్ర బిందువులుగా మారుతున్నాయని భద్రతా సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు, నిఘా సంస్థలు సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు మరింత ముమ్మరం చేశాయి. డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. దేశ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాపై 'జీరో టాలరెన్స్' విధానంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ భారీ పట్టివేతతో మరోసారి మాదకద్రవ్యాల ముఠాలకు గట్టి హెచ్చరిక వెళ్లిందని, అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఒంగోలు గిత్త విగ్రహం కూడా ఆవిష్కరణ



**20 మంది ప్రముఖులకు ఘన నివాళి**

**ఒంగోలు గిత్త విగ్రహం కూడా ఆవిష్కరణ**

**మంత్రి నారా లోకేష్**

**ఒంగోలు, ఆగస్టు 28, :**

సమాజానికి విశిష్ట సేవలందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆవిష్కరించారు. కిమ్స్ హాస్పిటల్ ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, నాయకులు హాజరయ్యారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన వారి ఆలోచనలు, త్యాగాలు, సేవలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా కొత్త తరాలు వారి జీవిత గాథలను తెలుసుకుని ఆదర్శంగా తీసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ప్రసిద్ధ ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఒంగోలు జాతి పశువుల విశిష్టతను చాటిచెప్పేలా ఈ విగ్రహం నిలుస్తుందని పేర్కొన్నారు. ఒంగోలు సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ విగ్రహం నగరానికి మరో ఆకర్షణగా మారుతుందని అభిప్రా యపడ్డారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా చరిత్రను సజీవంగా ఉంచే ప్రయత్నం జరుగుతోందని పలువురు నాయకులు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావం, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువతలో చైతన్యం కలిగించేలా ఈ విగ్రహాలు సందేశాత్మకంగా నిలుస్తాయని అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివా సులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఒంగోలు నగర అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మహనీయుల సేవలను గుర్తుచేస్తూ, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ఒంగోలు నగర చరిత్రలో మరో ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.




## స్వర్ణ నియోజకవర్గాలే అభివృద్ధికి మార్గం

**అమరావతి, ఆగస్టు 28, :**

రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ప్రతి నియోజకవర్గంలో స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలన లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాలంటే ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రణాళికల అమలుతోనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించి వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సీఎం సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో రాఖీ వేడుకలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28, :**

రక్షాబంధన్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో వివిధ పాఠశాలలు, సంస్థలకు చెందిన చిన్నారులు, విద్యార్థులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, రాష్ట్రపతి కూడా వారి కి ఆశీస్సులు అందించారు. కార్యక్ర మం ఆత్మీయ వాతావరణంలో సాగిం ది. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము రక్షాబంధన్ పం డుగ ప్రాముఖ్యత కేవలం అన్నా చెల్లెళ్ల అనుబంధానికే పరిమితం కాదని అన్నారు.



ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యతలను ప్రతిబింబించే పండుగగా రక్షాబంధన్ నిలుస్తుందని పేర్కొ న్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతర వ్యక్తులతో కూడా ఈ బంధాన్ని పంచుకోవచ్చని తెలిపారు. రాఖీ అనే పవిత్ర దారం ప్రేమ, సంరక్షణ, విశ్వాసానికి ప్రతీక అని రాష్ట్రపతి వివరించారు. కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుం డా స్నేహితులకు, మనకు ఇష్టమైన వ్యక్తులకు కూడా రాఖీ కట్టడం ద్వారా అనుబం ధాలను మరింత బలోపేతం చేయవచ్చని చెప్పారు. సమాజంలో పరస్పర సహకారం, మానవతా విలువలు పెంపొందించేందుకు ఈ పండుగ దోహదపడుతుందని పేర్కొన్నారు.



## ఉపరాష్ట్రపతికి రాఖీలు కట్టిన విద్యార్థులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28, :**

రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి భవన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపరాష్ట్రపతికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థు లతో కలిసి ఆత్మీయంగా గడిపిన ఉపరాష్ట్ర పతి వారికి ఆశీస్సులు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన విద్యార్థులతో ఉపరాష్ట్రపతి ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. చిన్నారులు కూడా ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఉపరాష్ట్రపతికి రాఖీలు కట్టడం తమకు మరపురాని అనుభూతిగా నిలిచిందని విద్యార్థులు పేర్కొన్నారు. రక్షాబంధన్ పండుగ ప్రేమ, విశ్వాసం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే పండుగగా రక్షాబంధన్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పరస్పర గౌరవం, బాధ్యతల భావనను ఈ పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు కట్టిన రాఖీలు ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచాయని ఉపరాష్ట్రపతి అన్నారు. దేశ భవిష్యత్తు అయిన చిన్నారు లు మంచి విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాం క్షించారు. విద్య తో పాటు మానవీయ విలువలు కూడా జీవి తంలో ఎంతో ము ఖ్యమని వారికి సూచించారు. ఉపరా ష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్ర మం ఆత్మీయ వాతావరణంలో సాగింది. చిన్నా రులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చి పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు.

## టైప్-1 మధుమేహ బాధిత చిన్నారులతో అమిత్ షా రాఖీ వేడుక

**అహ్మదాబాద్, ఆగస్టు 28, :**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రక్షాబంధన్ సందర్భంగా తన పార్లమెంటరీ నియోజకవర్గమైన అహ్మదాబాద్‌లో టైప్-1 మధుమేహంతో బాధపడుతున్న బాలికలతో కలిసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు అమిత్ షాకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన వారికి ఆశీస్సులు అందించారు. రక్షాబంధన్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీక అని అమిత్ షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా టైప్-1 మధుమేహంతో బాధపడుతున్న చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన అమిత్ షా, ఈ వ్యాధితో బాధపడే పిల్లలు జీవితాంతం ఇన్సులిన్ ఇంజెక్షన్లపై ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. దీనివల్ల కుటుంబాలపై గణనీయమైన ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. అలాంటి కుటుంబా లకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవా ్యప్తంగా టైప్-1 మధుమేహంతో బాధ పడుతున్న చిన్నారులకు జీవితాంతం ఉచిత ఇన్సులిన్ అందించే కార్యక్ర మాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అమిత్ షా వెల్లడించారు.





## భారత్--అర్జెంటీనా మధ్య ఎన్నికల సహకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28, :**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇంటర్నేషనల్ ఐడియా సభ్య దేశాల మండలి చైర్మన్ జ్ఞానేశ్ కుమార్ అర్జెంటీనా రాయబారి మారియానో అగస్టిన్ కౌసినోతో శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్, అర్జెంటీనా మధ్య ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతం, ఎన్నికల నిర్వహణలో పరస్పర సహకారం, ఎన్నికల సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో రెండు దేశాల ప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. 2026లో జరిగిన ఐఐసీడీఈఎం సదస్సులో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఎన్నికల వ్యవస్థలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు పరస్పర అనుభవాలను పంచుకోవడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఆధునిక విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పారదర్శకత పెంపు వంటి అంశాలపై రెండు దేశాలు కలిసి పనిచేయాలని అంగీకరించాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎన్నికల వ్యవస్థల్లో నిరంతర సంస్కరణలు అవసరమని సమావేశంలో చర్చించారు. ఎన్నికల సిబ్బం ది సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలని కూడా నిర్ణ యించారు. ఎన్నికల నిర్వహణలో ఎదుర య్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులకు ప్రత్యేక శిక్షణ అందించడం కీలకమని పేర్కొన్నారు. ఈ దిశగా పరస్పర సహకారంతో కొత్త కార్యక్రమాలను రూపొందించే అవకాశాలపై చర్చించారు. భారత్ ఎన్నికల నిర్వహణలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అనుభవాన్ని కలిగి ఉందని, ఆ అనుభవాన్ని ఇతర దేశాలతో పంచుకోవడం ద్వారా ప్రజా స్వామ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేయవచ్చని అధికారులు అభిప్రాయ పడ్డారు. అర్జెంటీనాతో ఈ సహకారం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.




# రూ. 1,00,648 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

**2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదనల ఆవిష్కరణ**

**గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రూ. 17,148 కోట్లు అదనం**

**ప్రాధాన్య రంగానికి రూ. 38,173 కోట్ల రుణ ప్రతిపాదనలు**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో బ్యాంకులు చోదక శక్తిగా నిలవాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 1,00,648 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు బ్యాంకులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. బ్యాంకింగ్, సీఎఫ్ఎల్ అధికారులతో కలిసి 2026-27 వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎల్‌డీఎం.. గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంక్ లింకేజీ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితరాలను పీపీటీ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ రంగానికి రూ. 14,736 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 20,614 కోట్ల రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ. 38,173 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ. 62,475 కోట్ల మేర లక్ష్యాలను రుణ ప్రణాళికలో పొందుపరిచినట్లు వివరించారు. ఇతర ప్రాధాన్య రంగానికి రూ. 2,823 కోట్ల రుణాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. గతేడాది రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనలో బ్యాంకులు మంచి ప్రగతి కనబరిచాయని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ బ్యాంకులు మరింత కీలకంగా వ్యవహరించి, లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్యం లబ్ధిదారులకు చేరాలంటే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థ కూడా వేగంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అన్ని ప్రగతి సూచికల స్కోరును ఏ ప్లస్ కేటగిరీకి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా లబ్ధిదారులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ పనితీరుకు అద్దంపడుతోందని.. అందువల్ల లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో బ్యాంకులు చోదక శక్తిగా నిలవాలని, నిర్దేశిత గడువులోగా సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంతో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, 'స్వయంణ బ్రాండ్ ద్వారా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మరింత మార్కెట్ కల్పించేందుకు బ్యాంకులు ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు రుణాలను వేగంగా మంజూరు చేయాలని సూచించారు. నాబార్డ్, ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్, ఆర్థిక అవగాహన కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

సమావేశంలో లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఆర్బీఐ ఎల్‌డీవో రోహిత్ అగర్వాల్, ఎల్‌డీఎం పి.వెంకట సుబ్బయ్య, ఆర్‌సేతి డైరెక్టర్ వి.అమరేశ్వరరెడ్డి, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ స్టేట్ హెడ్ బాబూరావు, వివిధ బ్యాంకుల అధికారులు, పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞానంద విజయానికి అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 28, :**




అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానందకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలి పారు. అంతర్జాతీయ చెస్ వేదికపై భారతదేశానికి మరోసారి గర్వకారణమైన విజయాన్ని అందించిన ప్రజ్ఞానంద ప్రతిభను సీఎం కొనియాడారు. ఈ విజయం దేశవ్యాప్తంగా క్రీడాభిమా నులను ఆనందపరిచిందని పేర్కొన్నారు. ప్రజ్ఞానంద తన అసాధారణ ప్రతిభ, ఏకాగ్రత, వ్యూహాత్మక ఆలోచనలతో ప్రపంచస్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఈ ఘనత సాధించారని సీఎం అన్నారు. చిన్న వయసులోనే ప్రపంచ చెస్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఆయన, వరుస విజయాలతో భారత చెస్‌కు కొత్త శక్తిని తీసుకొచ్చారని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత యువత సామర్థ్యాన్ని చాటిచెప్పిన క్రీడాకారుల్లో ప్రజ్ఞానంద ఒకరని అభిప్రాయపడ్డారు. గ్రాండ్ చెస్ టూర్ వంటి అత్యు న్నత స్థాయి పోటీలో విజేతగా నిలవడం సాధారణ విషయం కాదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపం చంలోని అగ్రశ్రేణి చెస్ క్రీడాకారులతో పోటీపడి టైటిల్‌ను సొంతం చేసుకోవడం ప్రజ్ఞానంద కృషి, పట్టుదలకు నిదర్శనమని తెలి పారు. ఆయన విజ యం భారత చెస్ చరిత్రలో మరో స్వర్ణాధ్యాయం గా నిలిచిపోతుందని అన్నారు. అంతర్జాతీయ వేది కలపై భారత ఖ్యాతిని మరింత ఉన్నత స్థాయికి తీసు'కెళ్లిన ప్రజ్ఞానంద విజయంపై ప్రతి భారతీయుడు గర్వప డాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. దేశ యువతకు ఆయన ఒక ఆదర్శంగా నిలుస్తు న్నారని, క్రమశిక్షణ, అంకితభావంతో లక్ష్యాలను సాధించ వచ్చని ఈ విజయం మరోసారి నిరూపించిందని తెలిపారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. ప్రజ్ఞానంద విజయం తో భారత చెస్ రంగానికి అంతర్జాతీ యంగా మరిం త గుర్తిం పు లభించిందని సీఎం అభిప్రా యపడ్డారు. ఇటీవల భారత చెస్ క్రీడాకారులు ప్రపంచ వ్యాప్తంగా అద్భుత విజయాలు సాధిస్తూ దేశానికి పేరు తెస్తు న్నారని, ఆ సంప్రదాయాన్ని ప్రజ్ఞానంద మరింత ముందుకు తీసుకెళ్తున్నారని కొనియా డారు. ఆయన విజయం యువ క్రీడాకా రుల్లో ఆత్మవి శ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. భవిష్య త్తులో కూడా ప్రజ్ఞానంద మరెన్నో అంతర్జాతీయ టైటిళ్లు గెలుచుకుని దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రపంచ చెస్‌లో భారత జెండాను మరింత ఎత్తుకు ఎగురవేసే సామర్థ్యం ఆయనకు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజ్ఞానంద విజయయాత్ర ఇలాగే కొనసాగాలని, మరిన్ని చారిత్రాత్మక ఘనతలు సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# హైడ్రా చెరువుల అభివృద్ధికి బీహార్ ఐఏఎస్‌ల ప్రశంసలు

**హైదరాబాద్, ఆగస్టు 28, :**



హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ కోసం హైడ్రా చేపడుతున్న చర్యలను బీహార్‌కు చెందిన సిటీ మేనేజర్ల బృందం ప్రశంసించింది. నగరం నడిబొడ్డున ఉన్న చెరువుల ఆక్రమణలను తొలగించి వాటిని తిరిగి అభివృద్ధి చేయడం సాధారణ విషయం కాదని వారు పేర్కొన్నారు. పట్టణ నీటి వనరుల సంరక్షణలో హైదరాబాద్ అనుసరిస్తున్న విధానం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రా యపడ్డారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "లీడర్‌షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ఫర్ మేనేజింగ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్స్"లో భాగంగా బీహార్ రాష్ట్రానికి చెందిన సిటీ మేనేజర్లు, ఐఏఎస్ అధికారుల బృందం హైదరాబాద్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతున్న చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చింది. ముఖ్యంగా కూకట్‌పల్లిలోని నల్లచెరు వు అభివృద్ధి పనులను సందర్శించి వివరాలు తెలుసు కుంది. నల్లచెరువులో ఆక్రమణల తొలగింపు నుంచి ప్రస్తుతం చేపట్టిన పునరుద్ధరణ పనుల వరకు జరిగిన మార్పు లను విమోస్ టెక్నోక్రాట్స్ డైరెక్టర్ యూనస్ అధికారుల బృందానికి వివరిం చారు. చెరువు పరిధి రక్షణ, బండ్ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, ప్రజలకు అందుబాటులో ఉండే సదుపా యాల కల్పన వంటి అంశా లను వివరించారు. చెరువును కాపాడేందుకు తీసుకున్న చర్యల ఫలితంగా పరిస ర ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడు తూ, నల్లచెరువు చుట్టూ భారీ స్థాయిలో నివాస ప్రాంతాలు ఉన్నప్పటికీ, చెరువు పునరు ద్ధరణతో వర్షపు నీటి పారుదల మెరుగుపడిందని వివరిం చారు. ఇన్‌లెట్లు, ఔట్ లెట్లు అభివృద్ధి చేయడంతో గతంలో తరచుగా ఎదురయ్యే వరద ముప్పు గణనీయంగా తగ్గిం దన్నారు. చెరువు పునరుద్ధరణ అనంత రం భూగర్భ జలాల మట్టం కూడా పెరిగిందని స్థానికులు అధికారుల బృందానికి తెలిపా రు. సిటీ మేనేజర్ల బృందం చెరువు చుట్టూ పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన ప్లే ఏరియాలు, నడక మార్గాలు, బండ్ నిర్మాణం, పచ్చదనం అభివృద్ధి వంటి అంశాలను పరిశీలిం చింది. సరస్సు పునరుజ్జీవనానికి ముందు పరిస్థితులు ఎలా ఉండేవో, ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులతో వచ్చిన మార్పులు ఏమిటో హైడ్రా అధికారులు వివరించారు.




# మహిళా సాధికారతకు ఐఎంఎస్ భవనాలు

**హైదరాబాద్, ఆగస్టు 28, :**

గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సంఘాల బలోపేతం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు శాశ్వత మౌలిక వసతులు కల్పించేందుకు రూపొందించిన ఈ ప్రాజెక్టు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. మంత్రి శ్రీమతి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రారంభోత్సవ ఏర్పాట్లను వేగవంతం చేస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ భవనాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ భవనాలను ప్రత్యేకంగా రూపకల్పన చేశారు. మహిళలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు, వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలు, ఉత్పత్తుల ప్రదర్శనలు, మార్కెటింగ్ అవకాశాలు ఒకే చోట లభించేలా అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడం, కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయడం ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది. సెర్ప్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ భవనాలు భవిష్యత్తులో మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలుగా మారనున్నాయి. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో ఒక్కో భవనాన్ని సుమారు 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.110 కోట్లుగా అంచనా వేయబడింది. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో జరుగుతున్న నిర్మాణ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకోవడంతో ప్రభుత్వం ప్రారంభోత్సవ కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ భవనాలను కేవలం ప్రభుత్వ కార్యాలయాలుగా కాకుండా మహిళా సంఘాలకు చెందిన ఆస్తులుగా అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా జిల్లాల జిల్లా సమాఖ్యలే వీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నారు. దీంతో మహిళా సంఘాలు తమ అవసరాలకు అనుగుణంగా ఈ భవనాలను వినియోగించుకునే అవకాశం లభించనుంది. భవనాల నిర్వహణ, వినియోగం, ఆదాయ వనరుల సృష్టి వంటి అంశాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళా సంఘాల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, గ్రామం, సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు మహిళల సామర్థ్యాలను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని, గ్రామీణ మహిళలకు కొత్త అవకాశాలను తెరుస్తాయని తెలిపారు. మహిళా సాధికారతను మరింత వేగవంతం చేయడంలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ఐఎంఎస్ భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత చిరునామాగా మారనున్నాయి. శిక్షణ, ఉత్పత్తి, మార్కెటింగ్, ఆర్థిక కార్యకలాపాలను ఒకే చోట నిర్వహించే సదుపాయం కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కొత్త ఊపునివ్వనున్నాయి. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణలో మహిళా సాధికారతకు ఇవి కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# నార్వే రాజు మృతిపై ప్రధాని మోదీ సంతాపం

**న్యూఢిల్లీ, 28, :**

నార్వే మహారాజు హరాల్డ్--5 మరణం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 89 ఏళ్ల వయసులో హరాల్డ్--5 కన్నుమూయడంతో నార్వేలో జాతీయ సంతాపం ప్రకటించగా, ప్రపంచ దేశాల నాయకులు సంతాప సందేశాలు తెలియజేస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా నార్వే రాజుగా సేవలందించిన హరాల్డ్--5 మరణం ఆ దేశానికి తీరని లోటని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సందేశంలో, ఈ ఏడాది ప్రారం



భంలో నార్వే పర్యటన సందర్భంగా హరాల్డ్--5ను కలిసిన విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో మహారాజు చూపిన ఆత్మీయత, దేశసేవ పట్ల ఆయనకున్న అంకితభావం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. భారత్--నార్వే సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషిని కూడా ప్రధాని కొనియాడారు. హరాల్డ్--5 1991 నుంచి నార్వే రాజుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందారని ప్రధాని పేర్కొన్నారు. ఆధునిక విలువలను రాజరిక వ్యవస్థలో ప్రవేశపెట్టి ప్రజలకు మరింత చేరువయ్యారని, సంక్షోభ సమయాల్లో దేశ ప్రజలకు ధైర్యం చెప్పిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. నార్వే ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. మహారాజు మరణంతో దుఃఖంలో ఉన్న రాజ కుటుంబ సభ్యులకు ప్రధాని మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు. నార్వే ప్రజలు ఒక గొప్ప నాయకుడిని కోల్పోయారని, ఆయన సేవలు చిరకాలం స్మరించబడతాయని పేర్కొన్నారు. హరాల్డ్--5 మరణంతో యువరాజు హాకోన్ నార్వే కొత్త రాజుగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

# రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



నెల్లూరు, ఆగస్టు 28, :

రక్షాబంధన్ పండుగ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ అనేది కేవలం సోదరుడు చేతికి రాఖీ కట్టించుకునే సంప్రదాయం మాత్రమే కాదని, ప్రతి అక్కాచెల్లెమ్మకు అన్నగా, తమ్ముడిగా అండగా నిలబడి వారి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు భరోసా కల్పించే బాధ్యతను గుర్తు చేసే పండుగ అని పేర్కొన్నారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. సమాజాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాలతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల ప్రతిభను వెలికితీసి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నెల్లూరు జిల్లాలో మహిళల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మహిళ ఎదుగుదలను నెల్లూరు అభివృద్ధిలో భాగంగా భావిస్తూ తాను పనిచేస్తున్నానని మంత్రి నారాయణ అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి అక్కాచెల్లెమ్మకు, మాతృమూర్తులకు రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి నారాయణ తన సందేశాన్ని ముగించారు. కుటుంబాల్లో ఆనందం, సంతోషం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రక్షాబంధన్ పండుగ మహిళల పట్ల గౌరవాన్ని మరింత పెంపొందించే సందర్భంగా నిలవాలని ఆయన అభిలషించారు.

# సాగునీటి కోసం రైతుల హైవే దిగ్బంధం



అనంతపురం, 28, :

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో సాగునీటి సమస్యపై శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి నాయకత్వంలో రైతులు రోడ్డెక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతపురం--బళ్లారి జాతీయ రహదారిపై రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి బైఠాయించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనడంతో హైవేపై వాహనాల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయాయి. ప్రభుత్వానికి తమ గోడు వినిపించడానికి తప్ప మరో మార్గం లేదని రైతులు పేర్కొన్నారు. నీటి విడుదల విషయంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. ఉరవకొండ సమీపంలోని హంద్రీనీవా బ్రిడ్జిపై జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రైతులు తమ ఆవేదనను వినూత్న రీతిలో వ్యక్తం చేశారు. పురుగుల మందు డబ్బాలను చేతబట్టి నిరసన తెలుపుతూ పంటలు ఎండిపోతే ఆత్మహత్యలే మార్గమవుతాయనే ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీరు అందక ఇప్పటికే అనేక ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పరిస్థితి మరింత విషమిస్తుందని హెచ్చరించారు. హంద్రీనీవా, హెచ్ఎల్సీ కాలువల ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న వేలాది కుటుంబాల భవిష్యత్తు ప్రస్తుతం నీటి లభ్యతపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రైతులు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. సాగునీరు లేక పంటల పరిస్థితి దయనీయంగా మారిందని, అప్పుల భారంతో రైతులు కృంగిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని నీటి విడుదలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని విమర్శించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమం కారణంగా హైవే పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని పర్యవేక్షించారు. రైతుల డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పోలీసులు హామీ ఇచ్చారు. కాగా సాగునీటి సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు స్పష్టం చేశారు.

# మహిళా కార్యకర్తలతో లోకేష్ రాఖీ వేడుక



ఒంగోలు, ఆగస్టు 28, :

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలులో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మహిళా కార్యకర్తలతో కలిసి ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కార్యకర్తలు మంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ప్రతిగా లోకేష్ కూడా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమం మొత్తం కుటుంబ వాతావరణాన్ని తలపించేలా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నారా లోకేష్, రక్షాబంధన్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, బాధ్యతలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు తన ప్రజా జీవితంలో ముందుకు సాగే శక్తిని ఇస్తాయని అన్నారు. రాజకీయాల్లో ప్రజలతో ఏర్పడే బంధం కుటుంబ అనుబంధానికి ఏమాత్రం తీసిపోదని వ్యాఖ్యానించారు. తోబుట్టువులు లేకపోయినా మహిళా కార్యకర్తలు తనను సొంత అన్నగా, తమ్ముడిగా ఆదరిస్తున్నారని లోకేష్ భావోద్వేగంగా చెప్పారు. "మీరు నన్ను సొంత అన్న, తమ్ముడిలా ప్రేమిస్తున్నారు. మీరే నా అక్కలు, నా చెల్లెళ్లు. మీరు చూపిస్తున్న ఆప్యాయత, అందిస్తున్న అండదండలే నాకు కొండంత బలం" అని పేర్కొన్నారు. ఈ మాటలు అక్కడ ఉన్న మహిళా కార్యకర్తలను భావోద్వేగానికి గురిచేశాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళల పాత్ర అత్యంత కీలకమని లోకేష్ అన్నారు. కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర అమూల్యమని కొనియాడారు. మహిళల సాధికారత, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి మహిళ గౌరవంగా, స్వాభిమానంతో జీవించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రక్షాబంధన్ పండుగ ద్వారా సమాజంలో పరస్పర గౌరవం, భద్రత, బాధ్యతల విలువలు మరింత బలపడతాయని మంత్రి పేర్కొన్నారు. మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. మహిళల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి మహిళ తన కలలను సాకారం చేసుకునే వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్యకర్తలు కూడా మంత్రికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో లోకేష్ చూపుతున్న చొరవను అభినందిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ సందర్భంగా ఏర్పడిన ఈ ఆత్మీయ వాతావరణం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల ప్రేమాభిమానాలతో మరింత బాధ్యతతో పనిచేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# వైఎస్ జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా నేతలు

తాడేపల్లి, ఆగస్టు 28, :

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా నేతలు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా నేతలు సంప్రదాయబద్ధంగా రాఖీ కట్టి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం జగన్ కూడా వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. రాఖీ పండుగ అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, ప్రేమ, అనురాగం, ఆత్మీయత, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మల పట్ల గౌరవం, బాధ్యత, రక్షణ భావనలను గుర్తు చేసే ప్రత్యేక వేడుకగా రక్షాబంధన్ నిలుస్తుందని తెలిపారు. సమాజంలో పరస్పర అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప సంప్రదాయంగా దీనిని అభివర్ణించారు. రాష్ట్రంలోని ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు, ప్రతి మహిళకు, ప్రతి బాలికకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జగన్ తన సందేశంలో పేర్కొన్నారు. మహిళలు ఎల్లప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.





# వరలక్ష్మీ వ్రతంలో మహిళలతో మంత్రి అనిత

నక్కపల్లి, ఆగస్టు 28, :

నక్కపల్లిలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రత మహోత్సవంలో నాలుగు వేల మంది మహిళలతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, రాష్ట్ర ప్రజలందరికీ వరలక్ష్మీ దేవి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వరలక్ష్మీ వ్రతం భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన పండుగ అని మంత్రి తెలిపారు. కుటుంబ సంక్షేమం, ఆయురారోగ్యాలు, ఆర్థికాభివృద్ధి కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ పూజలు నిర్వహిస్తారని చెప్పారు. నక్కపల్లిలో వేలాది మంది మహిళలు ఒకే వేదికపై పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి అంశాలపై కూడా మంత్రి మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రహదారులు, తాగునీరు, సాగునీటి వసతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి వేగంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చేరుకోవడం రైతాంగానికి చారిత్రాత్మక మలుపు అవుతుందని మంత్రి పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు ఇది శాశ్వత పరిష్కారంగా మారనుందని చెప్పారు. గోదావరి జలాలతో లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల స్థాయిలు కూడా మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు కీలకమని పేర్కొన్న మంత్రి, ఈ ప్రాంత రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉందన్నారు. నీటి లభ్యత పెరగడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సెప్టెంబర్ 2న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పోలవరం ఎడమ కాలువకు సంబంధించిన కీలక కార్యక్రమం జరగనుందని మంత్రి అనిత వెల్లడించారు.



# ఏపీ గ్రీన్ ఛైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ

మంగళగిరి, ఆగస్టు 28, :

జనసేన పార్టీ శాసన మండలి సభ్యుడు కొణిదెల నాగబాబు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్) సొసైటీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన సతీమణి పద్మజతో కలిసి పాల్గొన్నారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా వేదపండితులు నాగబాబుకు వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధికి సంబంధించిన కీలక కార్యక్రమాలను సమన్వయం చేసే బాధ్యతలను నాగబాబు చేపట్టడం విశేషంగా నిలిచింది. రాష్ట్రంలో హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఏపీ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఈ నియామకం జరిగినట్లు అధికారులు తెలిపారు. అటవీ సంపద పెంపు, పర్యావరణ సమతుల్యత పరిరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాల విస్తరణ, ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపు వంటి అంశాలపై కార్యనిర్వాహక కమిటీ ప్రత్యేక దృష్టి సారించనుంది. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో అటవీ మరియు వృక్ష విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ లక్ష్య సాధనలో ఏపీ గ్రీన్ సొసైటీ కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో వృక్షారోపణ, అడవుల సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాలను చేపట్టే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. నాగబాబు బాధ్యతలు స్వీకరించడంతో ఏపీ గ్రీన్ కార్యక్రమాలకు మరింత వేగం చేకూరుతుందని జనసేన నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చి ప్రతి పౌరుడిని భాగస్వామి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. హరిత రాష్ట్ర నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అటవీ సంపదను పెంపొందించడం అవసరమని అధికారులు తెలిపారు. ఏపీ గ్రీన్ ద్వారా చేపట్టే కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలోనూ కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని నాగబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం.



# పోలీసు సోదరులకు రాఖీ కట్టిన హోంమంత్రి

**అమరావతి, ఆగస్టు 28, :**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీసు సోదరులకు స్వయంగా రాఖీలు కట్టి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో కుటుంబాలకు దూరంగా ఉంటూ సమాజ రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న పోలీసుల త్యాగాలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హోంమంత్రి అనిత, రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, పరస్పర నమ్మకం, గౌరవం, భద్రతకు ప్రతీక అని అన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు ఎప్పుడూ ముందుండే పోలీసు సిబ్బంది సమాజానికి నిజమైన రక్షకులని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రశాంతంగా జీవించేందుకు పోలీసు శాఖ చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి కృషిని గుర్తించి సమాజం తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీసు ఉద్యోగం సాధారణ విధి కాదని, అనేక సందర్భాల్లో వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి ప్రజాసేవకు అంకితమవ్వాల్సి వస్తుందని హోంమంత్రి పేర్కొన్నారు. పండుగలు, కుటుంబ వేడుకలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది సమాజ భద్రత కోసం చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. అలాంటి వారికి రాఖీ కట్టడం ద్వారా వారు ఒంటరివారు కాదని, రాష్ట్ర ప్రజలందరూ వారి వెన్నంటే ఉన్నారనే సందేశాన్ని అందించాలనేదే తన ఉద్దేశమని వివరించారు. మహిళల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అనిత స్పష్టం చేశారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా జీవించే వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ మరింత సమర్థంగా పనిచేస్తోందని తెలిపారు. మహిళలపై నేరాల నివారణ, వేగవంతమైన చర్యలు, భద్రతా వ్యవస్థల బలోపేతం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పోలీసు కుటుంబాలను కూడా మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి కుటుంబ సభ్యులు అందించే సహకారం కూడా ఎంతో విలువైనదని పేర్కొన్నారు. పోలీసు కుటుంబాలు సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. పోలీసు సిబ్బంది అవసరాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం నిరంతరం ముందుంటుందని హామీ ఇచ్చారు. రాఖీ వేడుకల సందర్భంగా పోలీసు సిబ్బంది కూడా హోంమంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సేవలను గుర్తించి ప్రత్యేకంగా ఆత్మీయత చూపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పోలీసు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.



# గృహ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**విజయవాడ, ఆగస్టు 28, :**

రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణ శాఖ చేపడుతున్న కార్యక్రమాల అమలుపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాఖ ఉన్నతాధికారులతో కలిసి వివిధ పథకాల పురోగతిని మంత్రి పరిశీలించారు. గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న గృహ నిర్మాణ ప్రాజెక్టుల స్థితిగతులను అధికారులు మంత్రికి వివరించారు. నిర్మాణ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన, నిధుల వినియోగం, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎక్కడైనా పనుల్లో జాప్యం ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు గృహ వసతి కల్పనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు నాణ్యమైన ఇల్లు పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అందుతున్న సేవలపై కూడా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, నిర్మాణ దశలలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని మంత్రి అన్నారు. గృహ నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శాఖ అధికారులు వివిధ పథకాల అమలు స్థితిగతులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గృహహీనులకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

# ఇందిరమ్మ టవర్స్ లక్కీడ్రా పారదర్శకంగా నిర్వహణ

**హైదరాబాద్, ఆగస్టు 28, :**



హైదరాబాద్ మహానగరంలోని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ పథకంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ఎంపిక జరుగుతోందని స్పష్టం చేశారు. మీడియా, ప్రజల సమక్షంలో లక్కీడ్రా నిర్వహిస్తూ మొత్తం ప్రక్రియను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాంపల్లి, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కేటాయింపునకు లక్కీడ్రా నిర్వహించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్, రాజేంద్రనగర్ పరిధిలోని లక్ష్మీగూడ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రి స్వయంగా పాల్గొని డ్రా తీశారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్ల కోసం 600 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తామని మంత్రి తెలిపారు. లక్కీడ్రా అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన నిర్వహిస్తారని చెప్పారు. ఎంపికైన వారిలో ఎవరైనా అనర్హులుగా తేలితే అదనంగా ఎంపిక చేసిన 120 మందిలో అర్హులైన వారికి అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. ఈ విధానం ద్వారా నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్స్ తొలి విడతలో క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తైందని, అక్కడ సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, అందులో రెండు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. ప్రతి ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం నాలుగు విడతల్లో అందిస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు ఒక్క పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని మంత్రి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ అనంతరం పదేళ్ల తర్వాత అవసరాన్ని బట్టి ఇంటిని విక్రయించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ పత్రాలను బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం పొందే వెసులుబాటు కూడా ఉంటుందని వివరించారు. ప్రతి ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతుందని, 17 నుంచి 20 గజాల అన్‌డివైడెడ్ షేర్ భూమి కూడా లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు. ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5 శాతం, బీసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం, పారిశుధ్య కార్మికులు, నాలుగో తరగతి ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 10 శాతం చొప్పున రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా మహిళలకు 30 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు విలువైన ప్రాంతాల్లో సొంత ఇల్లు అందించడం ప్రభుత్వ సంకల్పమని, ఇందిరమ్మ టవర్స్ పథకం ద్వారా వేలాది కుటుంబాల జీవి తాల్లో కొత్త వెలుగులు నింపను న్నామని మంత్రి పేర్కొన్నారు.

# హైదరాబాద్--మియోషి భాగస్వామ్యానికి కొత్త దిశ

**హైదరాబాద్, ఆగస్టు 28, :**



తెలంగాణ--జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కీలక చర్యలు చేపట్టారు. జపాన్ పర్యటనలో భాగంగా మియోషి నగర మేయర్ ఫుకుయోకా సతోషితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధి బృందం, మియోషి నగర ప్రతినిధులతో కలిసి భవిష్యత్ సహకార అవకాశాలపై విస్తృత చర్చలు జరిపింది. హైదరాబాద్--మియోషి నగరాల మధ్య రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలను మరింత విస్తరించి, నైపుణ్యాభివృద్ధి, విద్య, సాంకేతికత, యువత మార్పిడి కార్యక్రమాల దిశగా తీసుకెళ్లాలని మంత్రి ప్రతిపా దించారు. తెలంగాణలో యువతకు ప్రపంచస్థాయి నైపు ణ్యాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఐటీఐలు, ఇతర సాంకేతిక విద్యా సంస్థల ద్వారా అంతర్జాతీయ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మియోషిలోని విద్యా, సాంకేతిక సంస్థలు మరియు తెలంగాణలోని శిక్షణా సంస్థల మధ్య ప్రత్యక్ష అనుసంధానం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. విద్యార్థులు, శిక్షకుల పరస్పర పర్యటనలు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, జపాన్ తయారీ విధానాలపై శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు వంటి అంశాలపై ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహిం చాలని మంత్రి సూచిం చారు. జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు పొందే యువతకు కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా జపనీస్ భాష, క్రమశి క్షణ, సామాజిక విలువలు, పని సంస్కృ తిపై అవగాహన కల్పి స్తున్నామని వివరించారు. ఈ ప్రక్రియలోకీలక పాత్ర పోషి స్తోందని తెలిపారు. జపాన్ పరిశ్రమలకు అవసరమైన నైపు ణ్యం కలిగిన మానవ వనరులను తెలంగాణ యువతతో అను సంధానించే దీర్ఘకాలిక భాగ స్వామ్యాన్ని రూపొం దించాలని మంత్రి ప్రతిపా దించారు. దీంతో తెలంగాణ యువతకు అంతర్జా తీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రెండు ప్రాంతాల మధ్య ఆర్థిక, సాంకేతిక సంబంధాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా మియోషి నగర పాలకులు కూడా సానుకూలంగా స్పందిం చినట్లు సమాచారం. స్మార్ట్ వ్యవసాయం రంగంలోనూ తెలంగాణ--జపాన్ మధ్య విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, సాంకేతిక ఆధారిత సాగు విధానాలు, ఉత్పాదకత పెంపు, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై పరస్పర సహకారం అవసరమని చెప్పారు. దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని వివరించిన ఆయన, జపాన్‌లో అమలవుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను రాష్ట్ర రైతులకు పరిచయం చేయడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026కు మియోషి మేయర్ ఫుకుయోకా సతోషితో పాటు నగర ప్రతినిధి బృందాన్ని మంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్--మియోషి మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసి, నైపుణ్యాలు, సాంకేతికత, విద్య, వ్యవసాయం, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల రంగాల్లో స్పష్టమైన ఫలితాలు ఇచ్చే భాగస్వామ్యాలను రూపొందించడమే లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ సమావేశంలో ఇరు ప్రాంతాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలవరం జలహారతికి సర్వం సిద్ధం





**అనకాపల్లి, ఆగస్టు 28, ::**

2న పాయకరావుపేట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పోలవరం జలహారతి కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి జిల్లా అధికారులతో సమా వేశమైన ఆమె, కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన ప్రతి అంశంపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యట న సందర్భంగా నిర్వహించనున్న పోలవరం జలహారతి కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున రవాణా, భద్రత, తాగునీరు, పార్కింగ్, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లను పకడ్బం దీగా చేయాలని మంత్రి అనిత అధికారులకు స్ప ష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు కార్యక్రమ ప్రాంగణంలో పూర్తి స్థాయి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వ యంతో వ్యవహరించాలని ఆమె కోరారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చేరుకోవడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు సముద్రంలో కలిసిపోయే నీటిని ప్రజల అవసరాలకు వినియోగించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలిస్తున్నాయని ఆమె అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రైతాంగానికి ఈ జలాలు ఎంతో మేలు చేయనున్నాయని, సాగునీటి అవసరాలకు దీర్ఘకాలిక పరిష్కారంగా నిలుస్తాయని వివరించారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. గోదావరి జలాల రాకతో వ్యవసాయం, తాగునీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నీటి వనరుల అనుసంధాన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల ప్రభావం చూపనున్నాయని ఆమె అన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రజలందరూ ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో పాటు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ, హౌసింగ్ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఏపీ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, చింతకాయల రాజేష్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమ విజయవంతానికి సంబంధించి అధికారులు తమ కార్యాచరణను వివరించారు. సెప్టెంబర్ 2న జరిగే జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలు గర్వించేలా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అనిత పేర్కొన్నారు. గోదావరి జలాలకు ఘన స్వాగతం పలుకుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ‘భోగి’లో శర్వానంద్ ఊర మాస్ లుక్

టాలీవుడ్ హీరో శర్వానంద్, దర్శకుడు సంపత్ నంది కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘భోగి’ నుంచి చిత్ర బృందం తాజాగా ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసింది. రాఖీ పండుగ సందర్భంగా ‘గంగ ఒక్కడే.. ప్రాణాలు ఐదు’ అనే సెంటిమెంట్ క్యాప్షన్‌తో విడుదల చేసిన ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తెలంగాణ గ్రామీణ వాతావరణంలో సాగే ఈ చిత్రంలో శర్వానంద్ తాటి ముంజలు కోస్తూ సరికొత్త పల్లెటూరి మాస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఉత్తర తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో 1960ల కాలం నాటి వాతావరణాన్ని సినిమాలో చూపించనున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. ‘భోగి’ చిత్రానికి సంబంధించిన దృశ్య ప్రభావాల పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి.

# విశ్వంభర కు డేట్ కష్టాలు!

హైదరాబాద్, ఆగస్టు 28, :

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘విశ్వంభర’ విడుదల తేదీపై మరోసారి చర్చ మొదలైంది. తొలుత దసరా సీజన్‌లో విడుదలవుతుందని భావించినా.. తాజా పరిణామాలతో ఆ రేసు నుంచి సినిమా తప్పుకున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్‌లో విడుదల చేసే అవకాశాలను నిర్మాణ సంస్థ పరిశీలిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. డిసెంబర్‌లో భారీ పోటీ డిసెంబర్‌లో ఇప్పటికే ప్రభాస్ ‘ఫౌజీ’, బాలకృష్ణ చీదీఖ111, షారుఖ్ ఖాన్ ‘కింగ్’, ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ వంటి భారీ చిత్రాలు బరిలో ఉన్నాయి. దీంతో ‘విశ్వంభర’కు సరైన రిలీజ్ డేట్ దొరకడం కష్టంగా మారింది. జనవరిలో ‘కాకా’.. చిరంజీవి నటిస్తున్న మరో చిత్రం ‘కాకా’ జనవరి 13న విడుదల కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ‘విశ్వంభర’ డిసెంబర్‌లో వస్తే నెల రోజుల వ్యవధిలోనే చిరంజీవి నుంచి రెండు భారీ సినిమాలు రానున్నాయి. సమ్మర్‌కు వాయిదా? ‘విశ్వంభర’లో విజువల్ ఎఫెక్ట్స్ అత్యంత కీలకం. వీఎఫ్ఎక్స్ పనులు ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. దీంతో పూర్తి ఔట్‌పుట్‌పై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేసిన తర్వాతే కొత్త విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అవసరమైతే 2027 సమ్మర్‌కు వాయిదా వేసే అవకాశాలపైనా చర్చ జరుగుతోంది.






# దీపిక వ్యాఖ్యలతో స్పిరిట్ పై చర్చ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘స్పిరిట్’ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమాలో తొలుత కథానా యికగా బాలీవుడ్ నటి దీపిక పదుకొనే పేరు వినిపించిన సంగతి తెలిసిందే. అయితే అనంతరం ఆమె ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవడంతో పలు ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. తాజాగా పారితోషకం విషయంలో తనకు ఎదురైన అనుభవంపై దీపిక చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఆజ్యం పోశాయి. పారితోషకంలో తేడాపై దీపిక ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీపిక.. సినీ పరిశ్రమలో పురుషులు, మహిళల మధ్య పారితోషకాల్లో ఉన్న వ్యత్యాసంపై మాట్లాడారు. ఓ సినిమాలో నటిస్తున్న అగ్ర కథానాయకుడికి నిర్ణయించిన పారితోషకం గురించి తనకు తెలుసని, తాను కూడా తన కెరీర్, మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుని తగిన పారితోషకం అడిగానని తెలిపారు. అయితే ఆ కథానాయకుడికి భారీ మొత్తంలో పారితోషకం చెల్లిస్తున్నామని, తనకు అడిగినంత మొత్తం ఇచ్చేందుకు చిత్ర బృందం వద్ద బడ్జెట్ లేదని చెప్పినట్లు వెల్లడించారు. అందుకే సినిమా నుంచి తప్పుకున్నా తనకు తగిన పారితోషకం ఇవ్వలేమని చెప్పడంతో ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు దీపిక తెలిపారు. అవకాశం చేజారిపోతుందనే భయంతో చాలామంది కథానాయికలు పారితోషకం విషయంలో రాజీ పడుతుంటారని, మహిళలు కూడా తమ పారితోషకం విషయంలో మరింత స్పష్టతతో, ధైర్యంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ‘స్పిరిట్’ గురించేనా? తాను చెప్పిన సినిమా ఏదో దీపిక వెల్లడించలేదు. సినిమా పేరును బయటపెట్టి మాట్లాడే వ్యక్తిని కాదని ఆమె స్పష్టం చేశారు. అయితే ఆమె చెప్పిన వివరాలు ‘స్పిరిట్’ సినిమాకు సంబంధించినవే కావచ్చని సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది.

# ఆ సినిమా చేయడం నా తప్పే: నయనతార

సినీ పరిశ్రమలో లేడీ సూపర్‌స్టార్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నయనతార.. స్టార్ హీరోలకు సమానంగా క్రేజ్, పారితోషికం అందుకుంటున్నారు. చిన్న చిన్న పాత్రలు, రెండో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత అగ్ర కథానాయికగా ఎదిగి వరుస విజయాలను సొంతం చేసుకున్నారు. తాజాగా కన్నడ స్టార్ హీరో యష్ నటిం చిన ‘టాక్సిక్’ చిత్రంతో ప్రేక్షకుల ముందు కు వచ్చారు. ఈ నేపథ్యంలో నయనతార గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్య లు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తన సినీ ప్రయాణంలో ఓ సినిమా చేయడం తాను తీసుకున్న అత్యంత చెత్త నిర్ణయమని ఆమె చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ‘గజినీ’ చేయడం తప్పేనంటూ.. తాను నటించిన సినిమాల్లో ‘గజినీ’ చిత్రానికి అంగీ కరించడం తప్పేనని నయనతార గతంలో పేర్కొ న్నారు. 2005లో ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సూర్య హీరోగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆసిన్ కథానాయికగా నటించగా.. నయనతార రెండో కథానా యికగా కనిపించారు. పాత్ర విషయంలో అసంతృప్తి ‘గజినీ’ సినిమాలో తన పాత్రను సరిగా చూపించలేదని నయన తార అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలు స్తోంది. కథానాయి కకు దగ్గరగా ఉండే పాత్ర అని చెప్పి.. సినిమాలో తనను మరో విధం గా చూపించారని, అది తనను ఎంతో బాధిం చిందని ఆమె వెల్లడించారు. అందుకే ఆ సినిమాలో నటించడం తన జీవితంలో తీసుకున్న తప్పు నిర్ణయాల్లో ఒకటిగా భావిస్తున్నట్లు గతంలో చెప్పుకొ చ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్య మాల్లో మరోసారి చర్చనీ యాంశంగా మారాయి.





# కష్టాలే సినిమాల్లోకి తెచ్చాయి.. అనంతిక

‘మ్యాడ్’ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నటి అనంతిక సనిల్‌కుమార్.. ‘8 వసంతాలు’ సినిమాతో మరింత గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె నటించిన ‘రోమాంచకం’ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా అనంతిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కుటుంబ నేపథ్యం, సినీ ప్రయాణంలో ఎదురైన సవాళ్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. చిన్నప్పటి నుంచే కళలంటే తనకు ఎంతో ఇష్టమని, ఆరో తరగతి నుంచే నృత్య ప్రదర్శనల్లో పాల్గొనేదాన్నని అనంతిక తెలిపారు. ఒక్కో ప్రదర్శనకు ఎంతో ఖర్చయ్యేదని, కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అమ్మానాన్నలు తనను ప్రోత్సహించారని చెప్పారు. తన కోసం అప్పులు చేసి మరీ కార్యక్రమాలకు పంపించేవారని, వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. తల్లిదండ్రులను గొప్పగా చూసుకోవాలనే లక్ష్యంతోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చినట్లు అనంతిక పేర్కొన్నారు. లుక్స్ కారణంగా అవకాశం కోల్పోయా సినీ ప్రయాణం ప్రారంభంలో తన రూపం కారణంగా కొన్ని అవకాశాలు చేజారిపోయాయని అనంతిక వెల్లడించారు. ఫొటోలు చూసి చిన్నపిల్లలా కనిపిస్తున్నావంటూ కొందరు తిరస్కరించేవారని చెప్పారు. తన రూపం కారణంగానే నాని నటిస్తున్న ‘ది ప్యారడైజ్’ సినిమాలో అవకాశం కోల్పోయినట్లు తెలిపారు. అవకాశాలు చేజారినప్పుడు బాధ కలిగినా.. ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా తీసుకుని ముందుకు సాగడమే తన నైజమని చెప్పారు. ‘రోమాంచకం’పై పూర్తి నమ్మకం ప్రస్తుతం విడుదలకు సిద్ధమవుతున్న ‘రోమాంచకం’ సినిమాపై అనంతిక పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీవితంలో మనకు రాసిపెట్టినది ఎప్పటికైనా దక్కుతుందని పేర్కొన్నారు.

“This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467